విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
శుక్రవారం 19 సెప్టెంబరు 2025 8 పేజీలు

కాణిపాకం ఆలయ చైర్మన్‌గా మణినాయుడు

విశాలాంధ్ర - చిత్తూరు : కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ చైర్మన్‌గా మణి నాయుడును (సురేంద్రబాబు)నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐరాల మండలం బొమ్మస ముద్రం గ్రామానికి చెందిన మణినాయుడు తెలుగుదేశం పార్టీకి విధేయుడుగా ఉంటూ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి విశేష కృషి చేశారు. గతంలో కూడా ఆయన కాణిపాకం ఆలయ చైర్మన్‌గా పని చేశారు. ఆయన పార్టీకి చేసిన కృషిని దృష్టిలో పెట్టుకొని పార్టీ అధిష్టానం మరో మారు కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ చైర్మన్‌గా అవకాశం కల్పించింది. అయితే ఆలయ పాలకమండలి సభ్యులను నియమించాల్సి ఉంది.

పటిష్ఠ నిఘా

- వేల మంది పోలీసులతో బ్రహ్మోత్సవాలకు భద్రత
- శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేసాం
- గరుడ సేవ రద్దీని దృష్టిలో ఉంచుకొని పగడ్బందీగా ఏర్పాట్లు
- తిరుపతిలో ఐదు ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసాం
- ఆ పార్కింగ్ స్థలాల నుండి ఆర్టీసీ ద్వారా తిరుమలకు భక్తులకు రవాణా సౌకర్యం
- తిరుపతి జిల్లా ఎస్పి సుబ్బారాయుడు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో భాగంగా, టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, తిరుపతి జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడు, టీటీడీ సి.వి.ఎస్.ఓ మురళీకృష్ణ, మీడియా ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ మాట్లాడుతూ, భక్తుల భద్రత, సౌకర్యం కోసం సమగ్ర ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, క్యూ లైన్లలో క్రమశిక్షణ, అత్యవసర వైద్య సదుపాయాలు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై 2లో

స్వయం సహాయక సంఘాల..

జీవనోపాదులు పెరగాలి

- క్షేత్రస్థాయిలో ప్రణాళిక సిద్ధం చేయాలి
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవనోపాలు పెరిగేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. గురువారం జిల్లా సచివాలయంలో స్వయం సహాయ సంఘాల జీవనోపాలు పెంపుపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ఆర్థిక స్వావలంబన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను చేపట్టాయని ఈ పథకాలన్నీ సంఘ సభ్యులకు చేరువ కావాలన్నారు. అనేక పథకాలు జిల్లాలోని వివిధ శాఖలతో ముడిపడి ఉన్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయం చేసుకొని తమ పరిధిలోని సంక్షేమ ఫలాలను సంఘ సభ్యులకు అందించేందుకు కృషి చేయాలన్నారు. అప్పుడే వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని దీని దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. 2లో

భక్తుల అభిప్రాయ సేకరణతో..

మరింత నాణ్యతగా సేవలు

- గత సంవత్సరం నుండి అన్నప్రసాదం రుచి పట్ల భక్తుల సంతోషం
- టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్
- అన్న ప్రసాద కేంద్రంలో టీటీడీ ఈవో తనిఖీలు

2లో

మునోత్ బ్యాటరీ పరిశ్రమలో..

భారీ అగ్ని ప్రమాదం

- అగ్నికి ఆహుతైన లిథియం బ్యాటరీలు

విశాలాంధ్ర - రేణిగుంట: తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని మునోత్ బ్యాటరీ కంపెనీలోని లిథియం అయాన్ బ్యాటరీ యూనిట్లో గురువారం తెల్లవారుజామున స్టోర్ రూమ్ లోని పవర్ బ్యాంకుల బ్యాటరీలు పేలి మంటలు ఎగసిపడుతుండడంతో ఫైర్ స్మోక్ అలారం మోగగానే అప్రమత్తమైన యాజమాన్యం వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఆరు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు. రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని మునోత్ లిథియం బ్యాటరీ కంపెనీనీ 30 ఎకరాలలో రూ 800 కోట్లతో మూడు దశలలో ఏర్పాటు చేశారు. 2లో

పటిష్ఠ నిఘా

(మొదటి పేజీ తరువాయి) ప్రత్యేక దృష్టి పెట్టినట్టు చెప్పారు. అదనపు పోలీస్ సిబ్బందిని మోహరించి, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేయబడుతుందని, కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం పరిస్థితిని గమనిస్తామని ఎస్పీ వివరించారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, టిటిడి మరియు ఇతర విభాగాలతో సమన్వయంగా పోలీసులు పనిచేస్తారని ఆయన స్పష్టం చేశారు.ప్రవేటు, సొంత వాహనాల్లో కంటే అర్టీసీ బస్సుల్లో భక్తులు తిరుమలకు రావాలని విజ్ఞప్తి. చేసారు.టీటీడీ సివిఎస్ఓ మురళీకృష్ణ, మాట్లాడుతూ బ్రహ్మోత్సవల్లో 1,500 మంది విజిలెన్స్ సిబ్బంది బ్రహ్మోత్సవాల విధుల్లో పాల్గొంటున్నారని విజిలెన్స్ తో పాటు అనుబంధ విభాగాలైన ఆక్టోపస్, ఎన్డీ.ఆర్.ఎఫ్ బలగాలు నిరంతరం భక్తుల భద్రతను పర్యవేక్షిస్తారని, నిఘా వ్యవస్థలో ఎలాంటి లోపం లేకుండా పనిచేస్తామన్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ అన్నిరకాల సదుపాయాలు కల్పిస్తుందని, తిరుమల తిరుపతిలో ఎక్కడెక్కడ ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలు ఉన్నాయి.వాటికి డైరెక్షన్ తెలియపరిచే వీడియో విడుదల చేస్తామన్నారు.వాహనసేవలను తిలకించేందుకు గ్యాలరీల్లోకి వచ్చే భక్తులు పాదరక్షలు, లగేజీ తీసుకురావద్దని మనవి చేసారు.స్వామివారి వాహనసేవపై చిల్లర నాణేలు విసరడం నిషేధమని భక్తులు టీటీడీ, పోలీసులు సూచనలు పాటించి.బ్రహ్మోత్సవాలు సక్సెస్ కు సహకరించాలని కోరుతున్నామన్నారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, రవిమనోహర చారి శాంతిభద్రత, రామకృష్ణ తిరుమల, కులశేఖర్ మరియు పోలీస్ అధికారులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

జీవనోపాదులు పెరగాలి

(మొదటి పేజీ తరువాయి) సంఘాల్లోని చదువుకున్న సభ్యులను గుర్తించి స్థానికంగా ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే గ్రామాల్లో ఉన్న సాంఘిక దురాచారాల వల్లే చోటు చేసుకునే పరిణామాలను వివరించి వారిని చైతన్యపరిచి ఈ దురాచారాలను నియంత్రించేందుకు సంబంధిత శాఖలు చొరవ చూపాలన్నారు. గ్రామాల్లో పరిశుభ్రత తదితర అంశాల్లో కూడా సంఘ సభ్యులను భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రధానంగా హార్టికల్చర్ పశుసంవర్ధక శాఖ లు సంఘ సభ్యులకు అనేక పథకాలను అందించే అవకాశం ఉందని ఈ పథకాలన్నీ సంఘాలు సద్వినియం చేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన పథకాలు అర్హులైన ప్రతి సంఘానికి అందే విధంగా క్షేత్రస్థాయిలో అన్ని శాఖలు సహకరించాలన్నారు. సంఘంలోని చదువుకుని సాంకేతిక రంగం పట్ల అవగాహన ఉన్న సభ్యులను గుర్తించి వారి ఎంచుకునే వ్యాపార రంగాలకు ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. ఈ విషయంలో బ్యాంకర్లు సహకరించాలన్నారు.క్షేత్రస్థాయిలో అన్ని పథకాలను సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకునే విధంగా ప్రణాళికలో సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి శ్రీదేవి, జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు డీఈవో వరలక్ష్మి, డిపిఓ సుధాకర్ ,వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు .

భారీ అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి) దీనిపై రీజనల్ ఫైర్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ మునోత్ బ్యాటరీ కంపెనీలో అగ్ని ప్రమాదం జరిగిందని మాకు సమాచారం రావడంతో వెంటనే తిరుపతి అగ్నిమాపక యూనిట్ నుంచి ఏ డి ఎఫ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రెండు ఫైర్ ఇంజన్లను పంపించడం జరిగిందన్నారు. మంటలు ఎక్కువగా ఎగసిపడుతుండడంతో డిడిఆర్ఎఫ్ఓ రమణయ్య, ఏ డి ఎఫ్ ఓ కిరణ్ కుమార్ లు కలిసి సమీపంలోని శ్రీకాళహస్తి,పుత్తూరు, నగిరి,పాకాల మరియు ఓ ప్రైవేట్ కంపెనీ యొక్క ఫైర్ ఇంజన్లను తెప్పించి మంటలను అదుపు చేశామన్నారు.నైట్ షిఫ్ట్ లో నలుగురు సిబ్బంది మాత్రమే పనిచేయడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. సుమారు రూ 30 కోట్ల వరకు ఆస్తి నష్టం జరిగి ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

విశాలాంధ్ర- పుత్తూరు: పుత్తూరు ప్రాజెక్టు మున్సిపాలిటీ 1సెక్టర్ నేసనూరు సచివాలయంలోనే అంగన్వాడి కేంద్రంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం రెండవ రోజు అయినా స్వస్థ నారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో అందులో భాగంగా లబ్ధిదారులు అయిన గర్భవతులు, బాలింతలు మరియు చిన్నపిల్లల ఆహారపు అలవాట్లు పద్ధతులు తెలుసుకోవడంపై అవగాహన కల్పించారు. 0 నుంచి 6 సంవత్సరాలు పిల్లలకు వయసుకు తగ్గ ఎత్తు, ఎత్తుకు తగ్గ బరువు కొలతలు తీసి పిల్లల యొక్క పోషణ స్థితిని గుర్తించి అధిక బరువు ఉన్న పిల్లలను వైద్య సిబ్బందికి రిఫర్ చేసి ఒబిసిటీ ఉన్నవాళ్లను గుర్తించి తగు చికిత్స గురించి తెలియజేయడం జరిగింది. ఊబకాయాన్ని అరికట్టడానికి చక్కెర మరియు నూనెను తగ్గించి సమతుల్య ఆహారం, శారీరక శ్రమ ద్వారా అరికట్టవచ్చు అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుత్తూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సూపర్వైజర్ డి.శ్రీదేవి వైద్య సిబ్బంది డాక్టర్ ప్రవీణ్ కుమార్ మార్టిన్ లూథర్ పసల ఎం.ఎల్.హెచ్.పి కీర్తి, సూపర్వైజర్ కళావతి మరియు ఆశా వర్కర్స్, అంగన్వాడీ కార్యకర్తలు కే.ధనమ్మ బి.భాగ్యలక్ష్మి, టి.సుమతి కే.కామాక్షమ్మ ఎం.సుమలత తదితరులు పాల్గొన్నారు.

మరింత నాణ్యతగా సేవలు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : టీటీడీ అన్నప్రసాదం నాణ్యత, రుచుల పట్ల ప్రపంచవ్యాప్తంగా భక్తుల నుంచి వస్తున్న అపూర్వ స్పందన కారణంగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో ట్రస్టు కార్పస్ నిధులు చాలా బాగా పెరిగాయని టీటీడీ ఈవో శ్రీ అనిల్‌కుమార్ సింగాల్ అన్నారు.గురువారం సాయంత్రం ఆయన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడి దర్శన సమయాలు, టోకెన్ విధానం, క్యూ లైన్ సౌకర్యాలు, అన్నప్రసాదం రుచి, తిరుమలలో వివిధ పాయింట్ల వద్ద అన్న ప్రసాదాల పంపిణీ తదితర అంశాలపై సమాచారం సేకరించారు.వంటశాల, స్టోర్ రూమ్, జీడిపప్పు బాక్సులను పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. అన్న ప్రసాద కేంద్ర సిబ్బంది, శ్రీవారి సేవకులతో కూడా ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్నదానం కార్యక్రమం 1985లో ప్రారంభమై, 1994లో అన్నప్రసాదం ట్రస్టుగా ఏర్పడిందని చెప్పారు. 2020 వరకు ఈ కార్యక్రమం నడవడానికి టీటీడీ గ్రాంట్ ఇస్తూ వచ్చిందని, ఆ తర్వాత స్వయం సమృద్ధిని సాధించిందని తెలిపారు.ప్రతి ఏటా విరాళాలు పెరుగుతున్నాయని, కార్పస్ నిధులు, వాటి వడ్డీలు గణనీయంగా పెరిగాయని చెప్పారు.2023-24లో కార్పస్ రూ.1854 కోట్లు, 2024-25లో రూ.2127 కోట్లు, 2025 ఆగస్టు వరకు రూ.2263 కోట్లకు చేరిందని వివరించారు.వడ్డీలు రూపంలో 2024లో రూ.221 కోట్లు, 2025లో రూ.270 కోట్లకు పెరిగిందని, ప్రస్తుతం వార్షిక వ్యయం రూ.150 కోట్లు ఉందని తెలిపారు. రూ.కోటి విరాళదారులు కూడా పెరిగారని, 2023-24లో 14 మంది ఉంటే, 2024-25లో 25 మంది, ఈ సంవత్సరం ఐదు నెలల్లోనే 14 మంది రూ.కోటి పైగా విరాళం అందజేశారని చెప్పారు.గత నాలుగు దశాబ్దాలుగా టీటీడీ భక్తులకు అందిస్తున్న విశ్వసనీయ సేవలతో భక్తులు విశేషంగా విరాళాలు అందజేస్తున్నారని అన్నారు.ప్రస్తుతం తాము వార్షిక బ్రహ్మోత్సవాలపై దృష్టి సారించామని, భక్తుల అభిప్రాయాలు, ఈ-మెయిల్, డయల్ యువర్ ఈవో, వాట్సాప్, సర్వే, %×ఎ=ా% ద్వారా వచ్చే సూచనలు వ్యవస్థలో అవసరమైన చోట సవరణలు చేయడానికి కీలకంగా ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఈ క్రమంలో టీటీడీ బోర్డు, సిబ్బందంతా సహకరిస్తున్నారని ఈవో తెలిపారు.ఈ తనిఖీల్లో అన్నప్రసాదం డిప్యూటీ ఈవో శ్రీ రాజేంద్ర, స్పెషల్ క్యాటరింగ్ అధికారి శ్రీ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

విద్యుత్ ఉద్యోగుల జేఏసీ హెచ్చరిక

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో మేనేజ్మెంట్ నిర్లక్ష్యం వహిస్తోందని డిస్కం జేఏసీ ఆరోపించింది. సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించింది. గురువారం మధ్యాహ్నం ఏపీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో జేఏసీ ఆధ్వర్యంలో జేఏసీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు పాల్గొని నినాదాలు చేశారు.జేఏసీ చైర్మన్ వి.దేవేంద్ర రెడ్డి మాట్లాడుతూ.., గత ప్రభుత్వంలో పిఆర్సి రివర్స్, పెండింగ్ డిఎలు, పిఆర్సి అరియర్స్ వంటి అంశాలపై అనేకసార్లు వినతిపత్రాలు సమర్పించినా ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదని, మేనేజ్మెంట్ తమ బాధ్యతలను విస్మరించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న డిఎ లను విడుదల చేయాలని, 1999-2004 మధ్య నియమితులైన ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు డైరెక్ట్ పేమెంట్, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 2022లో ఆమోదించిన పిఆర్సి అరియర్స్ బకాయిలను చెల్లించాలని, మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎనర్జీ అసిస్టెంట్లపై సర్వీస్ రూల్స్ అమలు చేయాలని జేఏసీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో 200 మందికి పైగా ఉద్యోగులు కో చైర్మన్ నాగరాజు, వైస్ చైర్మన్ బి.ఎల్. చలపతి, ఐ.సుబ్రహ్మణ్యం, డిస్కం కన్వీనర్ మురళీధర్, జిల్లా జేఏసీ చైర్మన్ వెలకటూరి గోపి, వైస్ చైర్మన్ జయమణి, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు చంద్రశేఖర్, సుబ్బన్న, వేణుగోపాల్, దామోదర్ రెడ్డి, యశ్వంత్, బాలకృష్ణ, సుబ్రహ్మణ్యం, త్యాగరాజు, భాస్కర్, మునస్వామి, బి.రమేష్, షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర - పెనుమూరు: మండల కేంద్రంలోని పెనుమూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గత కొన్ని కొన్ని సంవత్సరాలుగా పునాదులకే పరిమితం కావడంతో ప్రభుత్వం యాపాయ పడగలు ఆసుపత్రిని మంజూరు చేయ డంతో కాంట్రాక్టర్ పనులను నత్త నడకన చేయడంతో భవనం పూర్తి కాక పోవడంతో రోగులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని కొన్ని వార్తాపత్రి కలో ప్రచురించడంతో కలెక్టర్ సుమిత్ కుమార్ స్పందించి గురువారం ఉదయం పెరుమూరు ప్రభుత్వఆసుపత్రిభవనాన్ని సందర్శించి సూచనలు ఇచ్చారని తెలిపారు.

టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : విజయ నగరానికి చెందిన కృష్ణ హరీశ్ ఈశ్వర అనే భక్తుడు గురువారం టీటీడీ శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని పథకా నికి రూ.10 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్. నాయుడుకు విరాళం డీడీని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

దస్తావేజు లేఖరులు పెన్ డౌన్.. సేవలు బంద్

విశాలాంధ్ర-చంద్రగిరి: రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన కొన్ని విధానాల వలన అనగా ఆధార్ ఓ.టీ.పి, స్థానిక సంస్థల డేటా బేస్ ఆధారంగా ఆస్తుల రిజిస్ట్రేషన్లు మరియు రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన కార్డ్ ప్రైమ్ 2.0 సాఫ్ట్వేర్లోని సాంకేతిక లోపాల వలన దస్తావేజు తయారీ అనేది జటిలమవుతూ తీవ్ర జాప్యానికి గురవుతు న్నది. రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రజలు మరియు దస్తావేజు లేఖరులు చాలా విలువైన సమయాన్ని వృధా చేసుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతు న్నది. సదరు విధానాలలో మార్పు అవసరమని ప్రభుత్వానికి నివేదిస్తూ 19 మరియు 20 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా దస్తావేజులు లేఖర్లు పెన్ డౌన్ చేసి నిరసన తెలియజేశారు. ఆ తేదీలలో చంద్రగిరి దస్తావేజు లేఖరు లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అసిస్టెంట్స్ ఈ రెండు రోజులు రిజిస్ట్రే షన్ కు సంబంధించి ఏలాంటి సేవలు అందించబడవు అని మీకు తెలియజేశారు. సమస్యలు ఆధార్, సెల్ఫోన్ ఓ.టీ.పి లతో సమస్య ఓ.టి.పిలు సరిగా పోవడం లేదు. కస్టమర్లు ఓ.టి.పి.లు చెప్పుటకు భయపడుచూ సహకరించడం లేదు.స్టాంపులకు సంబంధించి సీరియల్ నెంబర్లను పి.డి.ఇలో ఎంట్రీ చేయడం కష్టతరం, ఒకవేళ ఎంట్రీ చేసిన తరువాత ఏదేని ఎడిట్ చేయవలసినంతట సదరు సీరియల్ నెంబర్ల ఎంట్రీలు పనిచేయక మరల అధనపు ఖర్చుతో కొత్త స్టాంపులు తీసుకొని పి.డి.ఇ. చేయాలి. పి.డి.ఇ.లో చిన్న చిన్న తప్పిదములకు ఎడిట్ ఆప్షన్లు లేవు. భూమికి సంబంధించి ఒక సర్వే నెంబరులోని విస్తీర్ణము ను ఒకరికి తప్ప, ఒకేసారి ఇద్దరికి, ముగ్గిరికి వగైరా రిజిస్ట్రేషన్లు చేయుటకు కుదరడం లేదు. వృద్ధులకు బయో మెట్రిక్ ఫింగర్ ప్రింట్స్ ఐరిస్లు పనిచేయక ఇబ్బందికరంగా ఉంటు న్నదని అలాగే ప్రైవేట్ అటెండెన్స్ గురించి ప్రజలకు చాలా ఇబ్బందులు పడుతున్నారంటూ తిరుపతి జిల్లా దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం స్టీరింగ్ కమిటీ సభ్యులు కేశవులు సి.యం, పెండ్యాల సుబ్రహ్మణ్యం నాయుడు, చంద్రగిరి దస్తావేజు లేఖలు తో కలిసి సబ్ రిజిస్ట్రార్ కొండారెడ్డి కి వినతిపత్రం సమర్పించారు.

మహిళలు జీవనోపాదులు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదగాలి

విశాలాంధ్ర - పాకాల : డ్వాక్రా మహిళలందరూ వకరా రుణాల ద్వారా జీవనోపాధిని ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఏపిఎం రామ్మోహన్ పేర్కొన్నారు. గురువారం పాకాల మండలం వెలుగు మండల సమైఖ్య ఏపిఎం రామ్మోహన్ ఆధ్వర్యంలో సి.సి లతో కలిసి సంఘమిత్రులు మన డబ్బులు-మన లెక్కలు కార్యక్రమంలో భాగంగా వెలుగు కార్యాలయం నుండి పాకాల ఆర్టీసీ బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.పి.ఎం రామ్మోహన్ మాట్లాడుతూ మన డబ్బులు-మన లెక్కలు పై సంఘమిత్ర లు అందరూ తమ పరిధిలోని సంఘ సభ్యులకు సంఘం నిధులు ఏ ఏ రూపాలలో ఎంత మొత్తంలో రుణాలు పొందవచ్చునో తెలియజేయాల న్నారు. అనంతరం పాకాల, ఉప్పరపల్లి లలో గ్రామసభలు నిర్వహించారు. సంఘ సభ్యులు పొందే రుణాల ద్వారాపశువులు కొనుగోలు విధానంపై వెటర్నరీ డాక్టర్ వినో ద్ కుమార్ వివరించారు. కార్యక్రమంలో సి.సిలు,సంఘ మిత్రులు అరుణ, నందీశ్వరి, గుణవతి, కల్పన, వాణి తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణులకు ఫలసరుకులు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య కళ్యాణ మండపంలో మహాలయ అమావాస్య సందర్భంగా పేద బ్రాహ్మణులకు పితృదేవతల పూజలకు కావలసిన సామాగ్రి నిత్యవసర సరుకుల ను విశ్రాంతి తెలుగు పండితులు బ్రహ్మశ్రీ ఆలూరు శిరోమణి శర్మ అందజేశారు. ఈ సందర్భంగా శిరోమణి శర్మ మాట్లాడుతూ మహాలయ అమావాస్య రోజు స్వర్గస్తులైన పితృదేవతలను పూజించడం ఎంతో ముఖ్యమని పేద బ్రాహ్మణులు కూడా పూజలు నిర్వహించేందుకు ప్రతి సంవత్సరం వారికి సరుకులు అందిస్తున్నామని తెలిపారు. నెల్లూరులో 34 మందికి గూడూరులో పదిమందికి మొత్తం 51 వేల రూపాయల విలువగల సరుకులను అందించామని వెల్లడించారు. అనంతరం బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు అనిమెళ్ళ శివకుమార్ మాట్లాడుతూ శిరోమణి శర్మ ఏ సేవా కార్యక్రమం నిర్వహించిన గూడూరు ప్రాంతంలోని పేద బ్రాహ్మణులకు అవకాశం కల్పిస్తారని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుండి అవార్డు పొందారని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని రాబోయే కార్తీకమాసంలో వారి ఆధ్వర్యంలో రుద్రాభిషేకం ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు కడివేటి రామ్మూర్తి ,కార్యదర్శి చిట్టమూరు శ్రీనివాసరావు, కోశాధికారి లలితమ్మ, కమిటీ మెంబర్లు శ్రీనివాస్ రావు, నరసింహారావు ,వెంకటేశ్వరరావు ,వెంకట సుబ్బారావు, విద్యావతి, రాజనారాయణ, వంశీకృష్ణ, ప్రసన్నకుమార్ ,బ్రాహ్మణులు పాల్గొన్నారు.

అన్యాక్రాంతమైన సీలింగ్ భూములపై విచారణ చేపట్టాలి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంట శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పంట శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిల్లకూరు మండలంలో సుమారు 13 వేల ఈ ఎకరాల సీలింగ్ భూములు ఉన్నాయని... నేడు అవి పూర్తిగా అన్యాక్రాంతం అయ్యాయని తెలిపారు. జాతీయ రహదారికి ఇరువైపులా సుమారు 200 కోట్ల రూపాయలు విలువచేసే సీలింగ్ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి కోట్ల రూపాయలు గడిస్తున్నారని ఆరోపించారు...నిజమైన లబ్ధిదారులకు గాకుండా అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అండగా నిలుస్తున్నారని అన్నారు.. పేదల కోసం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సీలింగ్ భూములను సేకరించిందని గుర్తు చేశారు... సీలింగ్ భూముల వ్యవహారంలో అక్రమార్కులకు అండగా నిలిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. చివరికి 10 కి పైగా గుంట పోరంబోకులుమాయమైపోయాయి అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ రామకృష్ణయ్య ,సర్వేపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పూల చంద్ర శేఖర్ ,చిల్లకూరు మండలం ఇంచార్జి ,వేమయ,గుంటమడు సుబరామరాజు,గూడూరు మండలం ఇంచార్జి సుబ్బారావు,జిల్లా నాయకులు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా సేవా పక్వాడ్

విశాలాంధ్ర - చంద్రగిరి: ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ చంద్రగిరి మండల పార్టీ ఆధ్వర్యంలో గురువారం చంద్రగిరి పంచాయతీ కార్యాలయం నందు మండల పార్టీ అధ్యక్షులు కాకి మాను మునిరాజ్ అధ్యక్షతన సేవా పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన శుభ సందర్భంగా జరిగిన ఈ సేవా పక్వాడ్ కార్యక్రమంలో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వెంకటముని నరేంద్ర మోడీ జీవిత విశేషాలు తెలిపారు. చంద్రగిరి గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు పండ్లు మరియు గిఫ్ట్ ను గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి రూపా దేవి, మహిళా మోర్చా నాయకురాలు ప్రశాంతి గిఫ్ట్ ప్రదానం చేశారు. మండల పార్టీ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దొరస్వామి, బిజెపి నాయకులు పురుషోత్తం రెడ్డి, నరేష్ కుమార్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి ఇందుశేఖర్, టి ఏ ప్రసాద్, శశి కుమార్, కిరణ్ కుమార్, చంద్రకళ, బుజ్జి, పుష్పలత భాయ్, దొరస్వామి నాయుడు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

రైతులందరికీ అందుబాటులో యూరియా: ఏవో మోహన్

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని 12 రైతు సేవా కేంద్రాల్లో 1470 యూరియా బస్తాలను పంపిణీ చేయడమైనది ఈ పంపిణీ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ జే మురళీకృష్ణ చౌడేపల్లి, చారాల రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేయడమైనది ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఏడు నియోజకవర్గాలలో 125 క్లస్టర్ల లోని 329 రైతు సేవ కేంద్రాలలో 20400 బస్తాలను పంపిణీ చేయడం అయినదని తెలిపారు. 8.9.25వ తేదీ 328 రైతు సేవ కేంద్రాలలో45000 బస్తాలను పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు.గతంలో 45 వేల హెక్టార్లు పంటకు దాదాపు 14 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయడమైనది. ప్రస్తుతం దాదాపు 22 వేల హెక్టార్లకు ఇప్పటికే 13 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసాము. ప్రస్తుతము జిల్లాకు సరిపడినంత యూరియా అందు బాటులో ఉన్నదని తెలిపారు.నాలుగవ తరం ఎరువులైన నానో యూరియా 500 మిల్లీ లీటర్లు ఒక యూరియా బస్తాకు సమానమని దీని ధర రూ. 225/- మాత్రమే అని తెలిపి ఎరువుల దుకాణాల్లో రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నదని దీనిని వాడడం వలన భూమి నీటి కాలుష్యం నివారించడంతోపాటు నత్రజని మొక్కలు సమర్ధవంతంగా ఉపయోగించు కుంటాయని తెలిపారు. రైతులు కొత్తతరం ఎరువులకు అలవాటు పడాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో పుంగ నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ శివకుమార్ వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ ఏఈఓ శివ శంకర్ సచివాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పోలీస్ శాఖ వారు పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయంలో

నవరాత్రి మహోత్సవం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 22 నుంచి అక్టోబరు 1వ తేదీ వరకు నవరాత్రి మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఈవో బాపిరెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. అందులో భాగంగా దేవీ నవరాత్రులలో జ్ఞానప్రసూనాంబ అమ్మవారు రోజుకొక అలంకారంలో దర్శనమివ్వనున్నట్లు తెలిపారు. 22న కలశ స్థాప అమ్మవారి స్థల నియం, శైలపుత్రి అలంకారం, 23న మహావిష్ణు ఉత్సవం, బ్రహ్మచారిణిదేవి అలంకారం, 24న తపస్సు ఉత్సవం చంద్రఘంటాదేవి అలంకారం, 25న కూష్మాండదేవి అలంకారం,26న అశ్వాసుర వధ ఉత్సవం, స్కంధ మాతదేవి అలంకారం, 27న వ్యాఘ్రాసుర వధ ఉత్సవం, కాత్యాయని దేవి అలంకారం, 28న రక్తబీజాక్షరి ఉత్సవం, శ్రీకాళరాత్రిదేవి అలంకారం, 29న బండాసుర వధ ఉత్సవం, మహాగౌరిదేవి అలంకారం, 30న మహర్నవమి ఉత్సవం, మహిషాసుర వర్ధిని అలంకారం, 1న న పార్వేత ఉత్సవం, విజయదశమి జరగనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని ఈవో కోరారు.

8వ రాష్ట్రీయ పోషణ మాసం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణ పరిధిలోని మాలవ్య నగర్ అంగన్వాడి కేంద్రం నందు 8 వ రాష్ట్రీయ పోషణ మాసం గూడూరు ఐసిడిఎస్ అధికారి షేక్ మెహబూబి ఆద్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా సి.డి.పి.వో మెహబూబి మాట్లాడుతూ గర్భవతులు , బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు , స్థూల కాయ నివారణ , చక్కెర, నూనె వినియోగం గురించి అవగాహన కల్పించారు.అదేవిధంగా పౌష్టికా హారం పై సలహాలు , సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ సూపర్ వైజర్ హైమవతి, సిబ్బంది అరుణ తులసి, జ్యోతి, రేణుక , మల్లీశ్వరి , కవిత, లక్ష్మీ , తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గూడూరు పట్టణంలోని అశోక్ నగర్ సెక్టార్ పరిధిలో ఉన్న నలజాలమ్మ వీధి , చాకలి పాలెం అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ సూపర్వైజర్ సుజన ఆద్వర్యంలో 8 వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

ఆగమోక్తంగా గురుదక్షిణామూర్తికి ప్రత్యేకపూజలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురుదక్షిణామూర్తికి గురువారం ఆగమోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గురుదక్షిణామూర్తికి పలు రకాల అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పిం చారు. భక్తులు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మా పొలానికి దారి కల్పించండి – రైతులు ఆవేదన

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం మండలం పరిధిలోని లక్ష్మీపురం, కొల్లగుంట గ్రామపంచాయతీ సంబంధించిన బొట్టు వారి పల్లి లెక్క ధాఖాలలో సర్వేనెంబర్ 284/2లో మూడు ఎకరాల 10 సెంట్లు విస్తీర్ణము గుంట పరుబోకి యున్నది. అందులో కొంత భాగము లక్ష్మీపురం గ్రామస్తులు స్మశానముగా వాడుకుంటున్నారు. సదరు కుంట పరంబోకిలో ఉత్తర భాగమున రైతులు అనాధిగా రాకపోకలు సాగిస్తున్నారు. ప్రస్తుతం కొంతమంది గ్రామస్తులు దారికి అడ్డుపడగా మేము వెళ్లి కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వో ని సంప్రదించి అర్జీ ఇవ్వడం జరిగింది. అనంతరం స్పందించిన ఎమ్మార్వో రైతులు రాకపోకలు సాగిచ్చుటకు ఎలాంటి అభ్యంతరము లేదని లిఖితపూర్వకంగా ఎండార్స్మెంట్ ఇవ్వడం జరిగింది. తమ అభ్యర్థన దారికి మార్కు చేసి ఇచ్చినారు, ఇదివరకే అనేకమార్లు పంచాయతీ రాజ్ ద్వారా స్మశాన రోడ్డు వేయడం జరిగినది అధికారులు ఎన్నిసార్లు నచ్చజెప్పినా దురుద్దేశంతో కొంతమంది గ్రామస్తులు అభ్యంతరం లేవనెత్తి రైతులు వారి పొలాలకు పోకుండా అడ్డుపడుతున్నారు. దారి వల్ల గ్రామస్తులకు ఎలాంటి నష్టం లేదు గ్రామస్తులు దారి అడ్డంగా గుంతలు తవ్వుతున్నారు, పంచాయతీ వారు వేసిన దారిని జెసిబి ద్వారా తవ్వి దారిని లేకుండా చేస్తున్నారు, మా పట్టా భూమిలలో రాతికూసాలు నాటుతున్నారు, రెవెన్యూ అధికారులు పోలీసు వారు వచ్చిన వారి పైన కూడా దౌర్జన్యం చేస్తున్నారు. ఈ కారణంగా రైతులు పంటలు వేసుకోక చేతికి వచ్చిన పంటలు అరువడి చేసుకోక ఎన్నో లక్షలు నష్టపోయరు.దయవుంచి సంబంధిత అధికారులు స్పందించి ఉన్నదారిని కల్పించవలసినదిగా కోరుచున్నాము. మాకు వేరే దారి లేక చాలా ఇబ్బంది పడుతున్నాము.

రక్తహీనత నివారణపై అవగాహన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మండలంలోని ఎంపేడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని ఇనగలూరులో స్వస్తి వారి స్వస్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా రక్తహీనత నివారణపై వైద్యాధికారి సుధీర్ కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు, గర్భిణిలు, బాలింతలురక్తహీనతతో మరణించకూడదని అందుకు సంబంధించిన వైద్యసదుపాయాలు అందించి రకహీనత సమస లేకుండా చూడాన్నారు. ప్రతి కాన్పు ఆరోగ్యకేంద్రంలో జరిగేలా చూడాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో బాలింతలు, గర్భిణీలకు ఇచ్చే బలవర్ధక ఆహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగంచేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో పరిశుభ్రతపై కూడా వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చెలికం పాపిరెడ్డి, శివారెడ్డి, సుబ్బయ్య, రామయ్య, నాగరాజు, ఈశ్వరరెడ్డి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సురుటుపల్లి ఆలయ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన హుండీల ద్వారా 6,61,802.00 రూపాయలు ఆదాయం వచ్చింది. గురువారం ఆలయ నంది మండపం వద్ద దేవాదాయ శాఖ తిరుపతి డివిజన్ తనిఖీదారులు పణిరాజశయన ఆధ్వర్యంలో ఆలయ కార్య నిర్వాహణాధికారిణి లత పర్యవేక్షణలో హుండీ కానుకలను ఆలయ సిబ్బంది లెక్కించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటలకు లెక్కింపు కొనసాగింది. ఈ నేపథ్యంలో 59 రోజులుగాను హుండీల ద్వారా 6,11,243 రూపాయలు,నిత్య అన్నదానము హుండీ ద్వారా 50,559 రూపాయలు ఆలయానికి ఆదాయం వచ్చినట్టు ఈ సందర్భంగా ఆలయ ఈవో లత పేర్కొన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో నాగలాపురం హెడ్ కానిస్టేబుల్ కుమార్ స్వామి రెడ్డి,ఆలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

అక్కంచెరువు పల్లి, ఉప్పరపల్లి వంకలను పరిశీలించిన ఎంపిడిఓ

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం, గుండ్లపల్లి గ్రామ పంచాయతి పరిధిలోని అక్కంచెరువు పల్లి మరియు ఉప్పరపల్లి వంకను ఐరాల ఎం.పి.డి.ఓ. చంద్ర శేఖర్ రెడ్డి, సందర్శించడం జరిగింది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వంక లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున, వెంకటాపురం మరియు వెంకటాపురం హరిజనవాడ గ్రామాలకు వెళ్ళే దారి కోతకు గురైనది కావున వెంటనే ఇసుక మూటలు వేపించి రహదారిని మరమ్మతు చేపిస్తామని తెలియజేశారు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరియు రహదారి పై ట్రాక్టర్ లాంటి పెద్ద వాహనాలలో ప్రయాణం చేయవద్దని, కోరినారు. కల్యాణి పంచాయతి కార్యదర్శి వారు ఎం.పి.డి.ఓ.కి పరిస్థితిని వివరించి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని దండోరా ద్వారా తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమా మహేశ్వర్, ఐరాల మండల అసిస్టెంట్ ఇంజనీర్, పంచాయతీ రాజ్ మరియు డిల్లి బాబు, డిప్యూటి ఎం.పి.డి.ఓ. అధికారులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెట్టే వ్యాపారులపై చర్యలు తీసుకోండి

-ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: యూరియా కొరత సాకు చూపుతూ రైతులను ఇబ్బంది పెట్టే వ్యాపారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శాసనసభ సమావేశాల్లో గురువారం ఆయన మాట్లాడారు. శ్రీకాళహస్తి ప్రాంతంలో కొంతమంది వ్యాపారులు యూరియా కావాలంటే గ్రోమోర్ లేదా వేరే ఎరువులు కొనాలని ఆంక్షలు విధిస్తున్నారన్నారు. ఇలా చేయడం వలన రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత శాఖ మంత్రి స్పందించి వ్యవసాయశాఖ అధికారులకు తగు మార్గ దర్శకాలు జారీ చేయడంతో పాటు... రైతులను ఇబ్బందులు పెట్టే వ్యాపారులపై చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు.

డ్రగ్స్ వద్దు.. ఆరోగ్యం ముద్దు..

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మండలంలోని తొండమనాడు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు తొండమనాడు నందు సే నో డ్రగ్స్.. నో స్మోకింగ్ అనే కార్యక్రమంపై భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, అవగాహన కల్పించారు. గ్రామ చావిడి నందు డ్రగ్స్ పొగ తాగడం కలిగే అనర్థాలను లఘు నాటికను ప్రదర్శించి, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.కృష్ణయ్య, ఉపాధ్యాయులు ఎన్.గుణశేఖర్ రెడ్డి, కుప్పయ్య, స్కౌట్స్ మాస్టర్ జయసింహ, గైడ్ కెప్టెన్ పద్మావతి విద్యార్థులు పాల్గొన్నారు.

ఈఎస్ఐలో 'స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్'

విశాలాంధ్ర-తిరుపతి: స్థానిక ఆర్.సి. రోడ్డు లోని ఈ.ఎస్.ఐ. ఆసుపత్రిలో మెడికల్ సూపరిం టెండెంట్ డాక్టర్. ఎం.శ్యాంబాబు ఆధ్వర్యంలో గురువారం 'స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభి యాన్' కార్యక్రమంలో భాగంగా మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తపోటు, చక్కర వ్యాధి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు నియమాలను డాక్టర్లు వివరించారు. పురుషులు ఇళ్లల్లో మహిళల ఆరోగ్యం పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్యాంబాబు పేర్కొంటూ, అక్టోబర్ 2వ తేదీ వరకు మహిళల ఆరోగ్యం పట్ల, వారి అభ్యున్నతి కోసం ప్రతి రోజూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో ఆసుపత్రి మహిళా స్పెషలిస్ట్ డాక్టర్స్ కె.పద్మావతి, ప్రోగ్రామ్ నోడల్ ఆఫీసర్ డాక్టర్. పద్మహస్త, డాక్టర్. హేమ కుమారి, లే సెక్రటరీ అధికారిణి రాధమ్మ, నర్సింగ్ సూపరింటెండెంట్ సి. అమ్ములు, స్పెషల్ గ్రేడ్ సివిల్ సర్జన్ డాక్టర్. డి. క్రిష్ణ కిషోర్, ఆర్.ఎం.ఓ. డాక్టర్. ఏ.వి.ఎస్. ప్రసాద్, డాక్టర్. కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డిఎ బిల్లులను విడుదల చేయాలి

ఎస్టియు మండల అధ్యక్షులు బాబిరెడ్డి

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ పెద్దపంజాణి పాఠశాల నందు గురువారం ఎస్టియు పెద్దపంజాణి మండల శాఖ కార్యవర్గ సమావేశం మండలాధ్యక్షుడు బాబు రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అధ్యక్షుడు బాబు రెడ్డి మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యలు పై చర్చించారు అదేవిధంగా పెండింగ్లో ఉన్న నాలుగు డి ఎ బిల్లులను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆర్థిక బకాయిలను కూడా విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు మండల ప్రధాన కార్యదర్శి ఏ గురు ప్రసాద్ మాట్లాడుతూ పిఆర్సికి కమిటిని నియమించాలని, అదేవిధంగా దసరా పండగ సందర్భంగా ఐఆర్ ప్రకటించి ఉద్యోగులకు తీపి కబురు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర నాయకులు పై వాసన్న, అంజాద్ అలీ ఖాన్, ఎస్టియు మండల నాయకులు శివ ప్రకాష్ బాబు, శ్రీనివాసులు, లక్ష్మీపతి, హరీష్ రెడ్డి, నాగరాజు, బయన్న, నారాయణ స్వామి, దిలీప్ కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పట్ల నేడు నిరసన

విశాలాంధ్ర-పూతలపట్టు: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్నందుకు నిరసనగా ఆందోళన కార్యక్రమం నిర్వహించబడును. కనుక ఉమ్మడి చిత్తూరు జిల్లా యువజన విభాగం విద్యార్థి విభాగం అందరూ కలిసి, మదనపల్లి ప్రభుత్వ మెడికల్ కళాశాల యందు హాజరుకావాలని ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర యువజన విభాగం (వైయస్ఆర్సీపీ) సంయుక్త కార్యదర్శి ఐరాల మండలం, మోరుంపల్లి గ్రామానానికి చెందిన. పి. దొరబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో గురువారం ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు స్టెప్స్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణపై ఐఈసీ వాహనం ద్వారా అవగాహన కల్పించారు. ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ మురళీకృష్ణ మాట్లాడుతూ ఎయిడ్స్కు మందులు లేవని నివారణ ఒక్కటే మార్గమన్నారు. అందుకు తగ్గ వైద్యసలహాలు తెలిపారు. ఇక ప్రతి ఒక్కరూ డ్రగ్స్కు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగంతో కుటుంబాలు వీధిన పడుతాయన్నారు. అదే విధంగా డ్రగ్స్ వలన కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్టెప్స్ ప్రాజెక్టు మేనేజరు భాస్కర్, సిబ్బంది, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మోటారుసైకిల్ అదుపుతప్పి బావిలో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలం బొమ్మసముద్రం దళితవాడ గ్రామానికి చెందిన రాజేష్ కుమార్ (47), తండ్రి శ్యామువేల్, గత మంగళవారం రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో తన టీవీఎస్ మోటార్సైకిల్పై ఇంటికి వస్తుండగా దురదృష్టవశాత్తు తంబిరెడ్డి పొలంలో ఉన్న బావిలో మోటార్సైకిల్తో సహా పడిపోయాడు. అయితే ఈ సంఘటన మరుసటి రోజు ఉదయం గ్రామస్థుల దృష్టికి వచ్చింది. బావి వద్ద చెప్పులు కనిపించడంతో అనుమానం కలిగిన వారు వెతికితే, ముందుగా మోటార్ సైకిల్ను బయటకు తీశారు. అనంతరం మూడు మోటార్ల సహాయంతో బావిలోని నీటిని బయటకు తీసిన అనంతరం రాజేష్ మృతదేహం తేలింది. ఈ ఘటనపై రాజేష్ భార్య రేబాకి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బాపిరెడ్డి డిప్యుటేషన్ మరో ఎనిమిది నెలలు పొడిగింపు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ కార్య నిర్వాహణాధికారి టి.బాపిరెడ్డి డిప్యుటేషన్ గడువును మరో ఎనిమిది నెలలు పొడిగిస్తూ దేవదాయశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ ఎం.హరి జవహర్ లాల్ ఉత్తర్వులు జారీ చేశారు. రెవిన్యూ శాఖలో డిప్యూటీ కలెక్టరు హోదాలో పని చేస్తున్న బాపిరెడ్డి గత ఏడాది నవంబరులో డిప్యుటేషన్ పై దేవదాయశాఖకు వచ్చారు. అప్పటి నుంచి ఈయన శ్రీకాళహస్తీ శ్వరస్వామి ఆలయ కార్యనిర్వాహణాధికారిగా పని చేస్తున్నారు. ఈ ఏడాదిలో అక్టోబరు చివరి నాటికి బాపిరెడ్డి డిప్యుటేషన్ గడువు ముగుస్తుంది. ఈ నేపథ్యంలో ఈయన డిప్యుటేషన్ గడువును వచ్చే ఏడాది జూన్ 30వ తేదీ వరకు పొడిగిస్తూ దేవదాయశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ ఎం.హరి జవహర్ లాల్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో వచ్చే ఏడాది జూన్ చివరి వరకు బాపిరెడ్డి ముక్కంటి ఆలయ ఈవోగా కొనసాగడానికి మార్గం సుగమం అయింది.

స్మశానానికి దారి చూపండి సారూ..!

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని డి ఎం పురం పంచాయతీ ఎస్ఎన్ కండిగ గ్రామానికి గత 15 సంవత్సరాలుగా స్మశానానికి దారి లేక అవస్థలు పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మండల రెవిన్యూ అధికారికి వినతిపత్రం అందించినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రామంలో అనారోగ్యంతో సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి గురువారం మృతి చెందారు. ఆ మృతదేహాన్ని స్మశానంకు తీసుకెళ్లడానికి దారి లేదని ఆవేదన వ్యక్తపరిచారు. కాలువ ద్వారా వెళ్లి ముళ్ల కంపులు తొక్కుకొని వెళ్లాల్సి ఉందని పేర్కొన్నారు. ఇలాగే ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఇకనైనా రెవెన్యూ అధికారులు స్పందించి స్మశానానికి దారి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎమ్మెల్యే పులివర్తి నాని గో దానం

విశాలాంధ్ర-పాకాల: చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని గురువారం బ్రాహ్మణులకు గోవును దానం చేశారు.పాకాల మండలం ఆదేనపల్లి పంచాయతీ పులివర్తివారిపల్లిలో పులివర్తి నాని స్వగృహంలో నిర్వహించిన ఆయన తల్లి త్రైమాసిక కార్యక్రమం సందర్భంగా పులివర్తి లక్ష్మీభారతి ఆత్మ శాంతి కోసం కుటుంబ సభ్యులతో కలిసి సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బ్రాహ్మణులకు పశుగ్రాసం, గోమాతను దానంగా అందజేశారు. కార్యక్రమానికి హాజరైన బంధువులు, మిత్రులు లక్ష్మీ భారతి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి పులివర్తి సుధా రెడ్డి, ఆయన తనయుడు పులివర్తి వినీల్ లతోపాటు బంధువులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వంద వసంతాల పండుగ నిర్వహణపై సమీక్ష

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని రాజా పానుగంటి బంగారమ్మ సీతారామానాయనిం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వంద వసంతాల వార్షికోత్సవం నిర్వహణపై గురువారం అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య అధ్యక్షతన పాఠశాలలో నిర్వహించిన ఈ సమావేశంలో పూర్వ విద్యార్థులు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ 1921లో స్థాపించిన పాఠశాల వంద వసంతాల వార్షికోత్సవాన్ని కరోనా కారణంగా 2021లో నిర్వహించ లేకపోయినట్లు పేర్కొన్నారు. ఈఏడాది వార్షికోత్సవం నిర్వహించేందుకు అభిప్రాయ సేకరణ తీసుకుంటున్నట్లు తెలిపారు. తదుపరి సమావేశాన్ని ఈనెల 28న ఆదివారం ఉదయం 10 గంటలకు పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గోపాలకృష్ణ, చిట్టిబాబు, పురుషోత్తం రెడ్డి, కుమార్ మోహన్, నిరంజన్, త్రిమూర్తి, కేశవ, లింకన్, రంగయ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికే వార్డు కమిటీలు

విశాలాంధ్ర-పుంగనూరు: వైయస్సార్ పార్టీని బలోపేతం చేయడం కోసమే పట్టణ పరిధిలో వార్డు కమిటీలు వేస్తున్నామని వైయస్సార్ పార్టీ మున్సిపల్ చైర్మన్అలీమ్ భాష పేర్కొన్నారు ఆయన గురువారం రోజున పార్టీ నాయకులు కార్యకర్తల తో కలిసి పట్టణ పరిధిలోని 15 వార్డులలో వార్డ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది ఈ కమిటీల ఏర్పాటులో మాజీ ఎంపీ ఎన్ రెడ్డప్ప ఎన్ అనూష రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని కమిటీలుగా ఏర్పాటైన వారందరికీ దిశా నిర్దేశం చేయడం జరిగింది ఈ సందర్భంగా అలీం భాష మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు వార్డు పరిధిలో కమిటీలను వేస్తున్నామన్నారు ఈ కమిటీలు అంతా ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు ఈ కమిటీలు అంతా ఎప్పటికప్పుడు కూటం ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రజలకు ఎత్తిచూపుతూ ప్రజల మనసును వైయస్సార్ పార్టీ వైపు చూపాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు షక్రుద్దీన్ షరీఫ్ కౌన్సిలర్లు కొండవీటి నటరాజ ఎండి అమ్ము పట్టణ అధ్యక్షులు ఇర్ఫాన్ రాజేష్ హేమంత్ పెద్దమని తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాలు కోల్పోయిన వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలి

ఎన్. శ్రీరాములు డిమాండ్

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి తహసీల్దారు కార్యాలయంలో ఉదయం 11 గంటలకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో జగనన్న కాలనీ పేరు మీద ఇల్లు కోల్పోయిన వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని ఎమ్మార్వోకి బాధితులు అందరితో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి ఎన్. శ్రీరాములు ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి కె.వై. రాజా మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏర్పడక ముందు ఒక రైతు దగ్గర శానంభట్ల దగ్గర భవన నిర్మాణ కార్మికులు ఒక భూమి కొనుగోలు చేసుకోవడం జరిగింది అక్కడ కార్మికులందరూ ఇంటి స్థలాలు నిర్మించుకున్నారు. ఒక పదిమంది మోల్డింగ్ పోసుకోవడం జరిగింది. కొంతమంది రేకుల షెడ్లు వేసుకోవడం అక్కడ కాపురాలు ఉండడం జరిగింది. వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు జగనన్న ఇండ్ల పేరుతో ఆ భూమిని అంతా మేము స్వాధీనం చేసుకుంటున్నాం మీకు ఇంటి స్థలాలు ఇస్తాం నష్టపరిహారంతో కట్టిస్తామని ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యే చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి అందరూ కూడా చెప్పడం జరిగింది కానీ దానిలో కొంతమందికి న్యాయం చేశారు కానీ 20 మందికి పైగా ఇంత వరకు స్థలాలు గాని ఏమాత్రం సహాయం చేయలేదని బాధితులందరూ ఆవేదన గురవుతున్నారు. గత ప్రభుత్వము నుంచి అనేక రకాలుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ఎమ్మార్వో దగ్గర వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. వీఆర్వోలు మీకు ఇంటస్థలాలు రావు మీకేం సంబంధం అని భయపెట్టడం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మేము డిమాండ్ చేస్తున్నాం, ఈ కారణంగా ఒక్కొక్క కార్మికుడు వేలాది రూపాలు నష్టపోవడం జరిగింది వీరందరూ రోజు వారి కూలీలు కూలి పనికి పోతే గాని కుటుంబం జరగదు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కలగజేసుకొని ఆ బాధితులకి అక్కడ ఇంటి స్థలాలు మంజూరు చేయాలని అలాగే ఎమ్మార్వో జగనన్న కాలనీలో సర్వే చేసి ఎక్కడైతే ఖాళీగా ఉన్నాయో ఈ బాధితులకి ఇంటి స్థలాలు చూపించాలని వారికి ఇల్లు కట్టు కోవడానికి మీరు చర్యలు తీసుకోవాలని బాధితులను ఆదుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాం. ఎన్నికలలో హామీ ఇచ్చారు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సీట్లు ఇస్తామని ఆ విధంగా నష్టపోయిన బాధితులకి ఈ ప్రభుత్వం వెంటనే బాధితులు ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో ప్రజానీకాన్ని సమీకరించి కార్మికులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున చంద్రగిరి ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరి స్తున్నాం. ఈ కార్యక్రమంలో కె.వై. రాజా, విజయ, చాన్ భాష, ధనమ్మ, పార్వతి, బాబు, మస్తానమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కాలువ పోరంబోకు మళ్లీ కబ్జా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండల పరిషత్ కార్యాలయానికి సమీపంలో తిరుపతికి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే కాలువ పోరంబోకు స్థలాన్ని ఓ వ్యాపారి మళ్లీ కబ్జా చేశారు. ఆరు సెంట్లకు పైగా ఈ స్థలం విలువ రూ.కోటికి పైమాటే. తిరుపతి ప్రధాన రహదారి పక్కనే గల ఈ స్థలం గతంలో కబ్జా చేయడంతో విశాలాంధ్ర జాతీయ దినపత్రిక వెలుగులోకి తెచ్చింది. దీంతో అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించారు. అయితే ఆ తరువాత ఈ భూమిని రక్షించకుండా అధికారులు ఏ కారణంగానో మిన్నకుండి పోయారు. ఇదే అదనుగా గతంలో కబ్జా చేసిన వ్యాపారి మళ్లీ ఈ భూమిని ఆక్రమించుకుని కంచె ఏర్పాటు చేశారు. ఆర్డీవో కార్యాలయానికి సమీపంలోనే ఇంత విలువైన భూమి కబ్జాకు గురైనా... రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడక పోవడం అనుమానాలకు తావిస్తోంది. అధికారులు ఇకనైనా స్పందించి ఈ విలువైన భూమిని కాపాడుకోవాల్సి ఉంది.

ఉపాధి పనులలో పురోగతి సాధించాలి

ఇన్‌చార్జి ఎంపీడీవో మోతి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు కూలీలు పురోగతి సాధించాలని ఉపాధి సిబ్బందిని ఇన్చార్జి ఎంపీడీవో మోతి కోరారు. మండలంలోని కాటూరు పంచాయితీలో గురువారం ఇంచార్జ్ ఎంపీడీవో మోతి ఉపాధి హామీ ఏపీవో దేవర తో కలసి ఉపాధి పనులను పరిశీలించారు. కూలీలతో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి హామీ పనులలో వంద రోజులు పని పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న సగటు కూలి ధర 307 రూ సంపాదిస్తూ నాలుగు గంటల పని కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూలీలతో మౌలిక వస్తువుల గురించి ఆరా తీయడం జరిగింది. కూలీలకు సకాలంలో వేతనాలు అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధి హామీ సిబ్బందితో ఆమె కొన్ని సూచనలు అందించారు గ్రామాలలోని పనుల పురోగతిని కూలీల హాజరును పనులు కొలతలను పని ప్రదేశంలో అవసరమైన సౌకర్యాలు నీరు,పనిలో గాయపడిన వారికి ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఏర్పాటు చేయాలన్నారు, కూలీలకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు, ఉపాధి పనులు ప్రజలకు రైతులకు ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. అనంతరం ఓటువాని గిరిజన కాలనీలో పరిశీలించారు. గిరిజనులు సుమారు 15 మంది విద్యార్థులు ఆధార నమోదు కాక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు ఆధార్ నమోదు కాని విధానంపై. సంబంధిత డిజిటల్ అసిస్టెంట్ అప్పగించి ఆధార్ నమోదు కేంద్రంలో ఏర్పాటు చేశారు. సచివాలయం తనిఖీ చేశారు. పంచాయతీ కార్యదర్శి మునెమ్మ ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్సీలో ఎంపికైన వారికి తక్షణమే ఉత్తర్వులు ఇవ్వాలి

విశాలాంధ్ర-చిత్తూరు: మెగా డీఎస్సీ 2025 ద్వారా ఎంపికైన అభ్యర్థులకు కోర్టు తీర్పుకు లోబడి షరతు తో తక్షణమే నియామక ఉత్తర్వులు ఇవ్వాలని వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ట్రెజరర్ రెడ్డి శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. పారదర్శకంగా డీఎస్సీ అభ్యర్థులను ఎంపిక చేసామని చెబుతున్న కూటమి ప్రభుత్వం ప్రమాణ పత్రాలు నియామక పత్రాలు అంటూ కాలయాపన చేసి ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగులు ఇవ్వడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని తెలిపారు. డీఎస్సీ రూల్స్ లో ఎన్నడూ లేని విధంగా సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా అధికారులు నిర్ణయాలు తీసుకోవడం వలన అభ్యర్థులు కోర్టును ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. రూల్స్ రూపకల్పనలో అధికారుల వైఫల్యం స్పష్టంగా కనబడుతోందన్నారు. ఇప్పటికే అభ్యర్థులు విసిగి పోయారని, ఖాళీలను ప్రకటించి వెంటనే పోస్టింగులు ఇవ్వాలని కోరారు. అలాగే దసరా సెలవుల్లో వారికి మెరుగైన వసతులతో నాణ్యమైన శిక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పట్టుబడ్డ వాహనాల వేలం

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల పోలీస్ స్టేషన్ పరిధి లో వివిధ కేసుల్లో పట్టుబడి స్టేషనులో నిల్వ ఉంచిన వాహనాలను గురువారం వేలం పాట ద్వారా విక్రయించారు. ఉదయం నుంచే ఆసక్తి గల వ్యక్తులు స్టేషన్ ప్రాంగణంలో హాజరై బిడ్డింగ్‌లో పాల్గొన్నారు. మొత్తం 37 మోటార్ సైకిళ్లు, 2 కార్లు వేలంలో పెట్టగా, పాల్గొన్న వారి మధ్య పోటీగా జరిగిన బిడ్డింగ్‌లో ఈ వాహనాలు కలిపి రూ.3,70,800కు అమ్ముడయ్యాయి. ఈ వేలంపాట పూర్తిగా పారదర్శకంగా జరిగిందని అధికారులు తెలిపారు. వేలం నిర్వహణలో డీఎస్పీ సాయినాథ్, సీఐ శ్రీధర్ నాయుడు, ఎస్సై రామ్మోహన్, తాసిల్దారు పి. శ్రీనివాసులు పర్యవేక్షణ వహించారు. అధికారులు పాల్గొన్న వారికి నిబంధనలు వివరించి, బిడ్డింగ్ ప్రక్రియను క్రమబద్ధంగా కొనసాగించారు. వేలంపాటలో పాల్గొన్న వారంతా ఆసక్తిగా బిడ్లు వేయడంతో వాతావరణం ఉత్సాహంగా మారింది. చివరికి నిర్ణీత మొత్తానికి వాహనాలు విక్రయించబడి, వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాలో జమ చేయనున్నట్లు ఒసేయ్ రామ్మోహన్ తెలిపారు.

సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆర్టీసీలో నెలకొన్న అపరిష్కృత సమస్యలను పరిష్కరిం చాలని ఏపీపీటీడీ ఎన్ఎంయూ శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో అధ్యక్షుడు జొన్నలగడ్డ మురళి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆర్టీసీ గ్యారేజ్ ఆవరణంలో ఎర్రబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ డిపోలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు న్యాయం చేయాలని తెలిపారు. శుక్రవారం కూడా నిరసన ప్రదర్శన జరగనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంఎస్ మణ్యంది. జీకే రెడ్డి, ఆనంద్, జగన్నాధం. నాగరాజు, మునీర్ కేఎస్ఆర్ కృష్ణ, గ్యారేజీ రెడ్డి పాల్గొన్నారు.

సర్వేలను వేగవంతం చేయండి

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలో ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలను వేగవంతం చేయాలని డి.ఎల్.డి.ఓ రామచంద్ర సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన పంచాయితీ కార్యదర్శుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి సంబంధించిన గ్రామాలలో నిర్వహిస్తున్నటువంటి స్వామిత్వ, కౌశలం, ఆధార్ సీడింగ్ తదితర సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. గ్రామాలలో పారిశుద్యం త్రాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమం జరిగేలా చూడాలని అన్నారు. అనంతరం గ్రామపంచాయతీల వారిగా జరుగుతున్న సర్వేలపై పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా డివిల్డిఓ ను మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి పరిపాలన అధికారి ఆనందబాబు డిప్యూటీ ఎంపీడీవో నాగార్జున రెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

హంద్రీనీవా జలాలతో చెరువులన్నీ నింపుతాం

విశాలాంధ్ర-పుంగనూరు: మండలంలోని మంగళం పంచాయతీ సమీపాన ఉన్న హంద్రీనీవా కాలువను గురువారం రోజున టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి టిడిపి మాజీ కౌన్సిలర్ ఇబ్రహీం టిడిపి నాయకులు మోహన్ రెడ్డి షామీర్ పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూఎక్కడో ఉన్న కృష్ణా జలాలను కుప్పం వరకు తీసుకొచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు ఈరోజు హంద్రీనీవా కాలువ పొడవునా చెరువులంతా నింపుకుంటూ రావడం జరుగుతున్న దన్నారు దీనివలన చుట్టుపక్కల ఉన్న చెరువులన్నీ నిండి పొంగిపొర్లుతూ ఆ ప్రాంతమంతా సస్యశ్యామలం కావడం జరిగిందన్నారు హంద్రీనీవా కాలువ చుట్టుపక్కల ఉన్న రైతులందరికి సంవత్సరానికి మూడు లేదా నాలుగు పంటలు పెట్టే అవకాశం దక్కిందన్నారు ఆ రీతిలోనే మంగళం పాత చెరువును నింపే విధంగా మా నియోజకవర్గ ఇన్చార్జి వర్యులు చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాలు రావడం జరిగిందన్నారు కాబట్టి ఈ చెరువును పూర్తిగా నింపడం వల్ల చెరువు ఆయకట్ట రైతులతో పాటు పుంగనూరు ప్రాంతం సస్యశ్యామలం కావడం జరుగుతుందన్నారు పాత చెరువు నిండడంతోఅండర్ గ్రౌండ్ వాటర్ పెరిగి పుంగనూరు పట్టణంలో నీటి కొరత లేకుండా ఇంటింటా త్రాగునీరు ఇవ్వడం జరుగుతుందన్నారు ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తారు గాని అభివృద్ధి చేసిన పాపాన పోలేదన్నారు మా ప్రభుత్వం వచ్చిన వెంటనే హంద్రీనీవా పూర్తి చేసి రైతన్నల పక్షాన నిలబడడం జరిగిందన్నారు కాబట్టి రైతులంతా కూటం ప్రభుత్వ పక్షాన నిలబడాలని కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సహకార సంఘం చైర్మన్‌కు సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తొట్టంబేడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన బీమాల భాస్కర్ ముదిరాజును గురువారం టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి ఘనంగా సత్కరించారు. రైతులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో పేట బాలాజీరెడ్డి, ఎంఎస్ రెడ్డి, రాఘవులు యాదవ్, మునెయ్య, బాలసుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

డిప్యూటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన భోజనం పెట్టాలని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ తిరుపతి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బి.సి వసతి గృహాన్ని గురువారం తిరుపతి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యేకంగా వసతి గృహ స్థితిగతులపై పూర్తి సమాచారం తీసుకున్నారు. విద్యార్థుల రహస్యంగా జిల్లా అధికారికి సమస్యలు ఏకరువు పెట్టుకున్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు పదో తరగతి పరీక్షలకు ప్రస్తుతం వెనుకబడిన విద్యార్థులు చదువుపై ఆసక్తి పెంచుకొని ప్రథమ స్థానంలో విద్యార్థులు ఉత్తీర్ణశాతంపై శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రత్యేకమైన బోధన ఉపాధ్యాయులు ఏర్పాటుతో వంద శాతం ఉత్తీర్ణతకు గురి పెట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు ప్రత్యేక దృష్టితో విద్యాభివృద్ధి కొరకు శ్రద్ధ చూపుతున్నదన్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక దృష్టితో సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు. వంట గదిలో ఉన్న భోజన సామాగ్రి, ప్రొవిజన్స్, హాస్టల్ పరిసరాలను మరుగుదొడ్లను, పరిశీలించారు. హాస్టల్ భవనం మరమ్మతు పనులను పరిశీలించారు. వర్షాకాలంలో హాస్టల్ పరిసరాల చుట్టూ దోమలు బెడద లేకుండా పిచ్చి మొక్కలు తొలగించాలన్నారు. విద్యార్థులు భయాందోళన చెందకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈయన వెంట శ్రీ కాళహస్తి బి సి సహాయ సంక్షేమ అధికారి మునేంద్రయ్య, వసతి గృహ ఇన్చార్జి అధికారి సింగ మాల రామయ్య ఉన్నారు.

యూరియా తగినంత సరఫరా ఉంది

జిల్లా వ్యవసాయ అధికారి మురళి కృష్ణ

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండలంలోని పలు ఆర్ ఎస్ కె క్లస్టర్ మరియు ప్రైవేట్ డీలర్లు షాపుల వద్ద గురువారం జిల్లా వ్యవసాయ అధికారి జె.మురళీకృష్ణ ఏడిఏ శివకుమార్ పుంగనూరు వారు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్లను పర్యవేక్షించారు. ఏడిఏ రైతులతో మాట్లాడుతూ యూరియా తగిన మోతాదులో వేయవలెను అవసరానికి మించి వాడిన భూసారం దెబ్బతింటుందని రైతులకు తెలియజేశారు యూరియా తగినంత సరఫరా ఉంది. రైతులు ఆందోళన చెందకుండా సంయమనం పాటించి కావలసిన యూరియా మాత్రమే తీసుకోవలనని ఆయన రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో, వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల అభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాలి

విశాలాంధ్ర-పెద్దపంజాణి: జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గిరిజన ఆవాస ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పనకు అభివృద్ధి పనులకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ద్వారా అధికారులందరూ సమన్వయంతో కృషి చేయాలని తాసిల్దార్ బి.హనుమంతు, ఎంపీడీవో బాలాజీ తెలిపారు. నాగిరెడ్డి పల్లి గ్రామపంచాయతీ కడపల్లిలో జరుగుతున్న సర్వే కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులందరూ తప్పనిసరిగా బడికి వెళ్లాలని, బాల్యవివాహాలు నిరోధించాలని, ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని గిరిజనులకు అధికారులు అవగాహన కలిగించారు ఆర్డబ్ల్యూఎస్ ఎ.ఈ. హేమలత ఉపాధి హామీ ఎపిఓ మురుగేషన్, ఎంసిఓ సుధాకర్, వీఆర్వో బాలాజీ, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు సుబ్రమణ్యం రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, భూపతి తదితరులు పాల్గొన్నారు.

20న అపోలోపెక్స్ - 2025 స్టాప్ ఎక్స్‌పో

- అరుదైన స్టాంపుల ప్రదర్శనకు విస్తృత ఏర్పాట్లు

- విద్యార్థులు, ఫిలాటెలీ అభిమానులకు ఆహ్వానం: డా. కీర్తన

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు మురకంబట్టులోని ది అపోలో యూనివర్సిటీ ఈ నెల 20వ తేదీ శనివారం ప్రత్యేకంగా 'అపోలోపెక్స్ 2025' స్టాంప్ ఎక్స్‌పోను ఘనంగా నిర్వహించబోతున్నట్లు ఫిలాటెలీ క్లబ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డా. కీర్తన థాంకాచన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక ప్రదర్శనలో 60 ఫ్రేముల విలువైన స్టాంపుల కలెక్షన్లను ప్రదర్శించనున్నారు. దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో అరుదైన మరియు రేర్ స్టాంపులు, అవార్డు గెలుచుకున్న ప్రత్యేక కలెక్షన్లు, అరుదైన లేఖల కవర్లు ఈ ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణలు కానున్నాయి.మణిపాల్ ఫిలాటెలిక్ న్యూమిస్మాటిక్ క్లబ్, ఇండియన్ పోస్టల్ శాఖతో సంయుక్తంగా అపోలో యూనివర్సిటీ ఫిలాటెలీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఎక్స్‌పో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు యూనివర్సిటీ క్యాంపస్‌లోని డా. ప్రభాత్ సి. రెడ్డి నాలెడ్జ్ సెంటర్ ఆడిటోరియంలో జరుగనుంది. అరుదైన స్టాంపుల చరిత్ర, సాంస్కృతిక ప్రాధాన్యత, వాటి అసాధారణ విలువను ప్రజలకు పరిచయం చేయడంతో పాటు విద్యార్థుల్లో ఫిలాటెలీ (స్టాంపుల సేకరణ)పై ఆసక్తి పెంచడం, చరిత్ర-సంస్కృతి అవగాహన పెంపొందించడం ఈ ప్రదర్శన ప్రధాన లక్ష్యం అని కీర్తన తెలిపారు. ఈ అరుదైన అవకాశం విద్యార్థులకు దేశీయ, అంతర్జాతీయ చరిత్రను దగ్గరగా తెలుసుకునే వీలును కల్పిస్తుందని, స్టాంపుల సేకరణను ప్రేరేపించే ఈ ప్రదర్శనను తప్పకుండా సందర్శించి ప్రత్యక్ష అనుభూతి పొందాలని ఆమె కోరారు.

దివ్యాంగ విద్యార్థులకు వైద్య నిర్ధారణ శిబిరం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో సహిత విద్యా విభాగం దివ్యాంగ విద్యార్థులకు వైద్య నిర్ధారణ పరీక్ష శిబిరం పలమనేరు నందు ఏర్పాటు చేయడ జరిగినది. ఈ శిబిరానికి బైరెడ్డిపల్లి మండలానికి చెందిన 23 మంది దివ్యాంగ విద్యార్థులు వారి తలిదండ్రులు పలమనేరు ఉర్దూ పాఠశాల నందు మెడికల్ అసెస్మెంట్ క్యాంపుకు హాజరవ్వడం జరిగినది. ఈ క్యాంపు నందు టిఎల్ఎం కిట్లు 14 రిలేటర్ ఒకటి వీల్ చైర్స్ రెండు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్ ఎస్ ఏ ఏపీ సి మద్దిపట్ల వెంకటరమణ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఐ ఈ కోఆర్డినేటర్ మధు బైరెడ్డిపల్లి మండల ఐఈఆర్‌పి టీచర్స్ యుగంధర్ నిర్మల సుభాషిని సిఆర్పి వెంకటరమణ పాల్గొన్నారు.

షటిల్ బ్యాడ్మింటన్‌లో విజేతలు బైరెడ్డిపల్లి విద్యార్థినులు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగినటువంటి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెలక్షన్స్ నందు చివరి రోజున షటిల్ బ్యాట్మెంటన్ అండర్ 17లో బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని బాలికలు గెలవడం జరిగినది. రన్నర్సా కడప నత్తం టీం గెలిచారు. అండర్ 14 విభాగంలో నెల్లిపట్ల జట్టు మొదటి స్థానం కడపనతం రెండవ స్థానం గెలుచుకున్నారు. అండర్ 17 బాలుర విభాగంలో కబడ్డీలో బైరెడ్డిపల్లి జట్టు గెలుచుకోగా ఏపీ మోడల్ స్కూల్ రన్నర్ ఆఫ్ గా నిలిచారు. అండర్ 14 బాలికల విభాగంలో కబడ్డీలో ఏపీ గురుకుల పాఠశాల మొదటి స్థానం నెల్లిపట్ల ద్వితీయ స్థానం గెలుచుకున్నారు. అండర్ 17 విభాగంలో బాలికల కబడ్డీలో కడపనంత మొదటి స్థానం బైరెడ్డిపల్లి రెండవ స్థానం గెలుచుకున్నారు.

మహిళలు ఆరోగ్యం కోసమే ప్రత్యేక వైద్య శిబిరాలు

విశాలాంధ్ర-సత్యవేడు: మహిళలు ఆరోగ్యం కోసమే స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభయాన్ పేరుతో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తిరుపతి జిల్లా సత్యవేడు మండలం దాసుకుప్పం పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ హర్షవర్ధన్ చెప్పారు. ఇందులో భాగంగా గురువారం కన్నవరం గ్రామంలో దాసుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ హర్షవర్ధన్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరంలో కొన్ని వ్యాధులకు వైద్య పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. ప్రధానంగా మహిళలు ఆరోగ్యకరంగా ఉండాలన్న ఉద్దేశంతో స్వస్థనారి స్వశక్తి పేరుతో వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టామన్నారు. తదనంతరం ఉచిత వైద్య శిబిరానికి 110 మంది రోగులు పాల్గొన్నారు. వీరందరికీ దాసుకుప్పం పిహెచ్సి వైద్యులు హర్షవర్ధన్ పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ క్రమంలో వైద్య సిబ్బంది హిమోగ్లోబిన్, షుగర్, బిపి వంటి పరీక్షలు నిర్వహించారు. దీంతోపాటు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్ లక్షణాలు, నివారణ తదితర అంశాలపై వైద్యులు అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో అంగన్వాడి కేంద్రం ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టిక ఆహారంపై సంబంధిత సూపర్వైజర్ చెంచులక్ష్మి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సూపర్వైజర్ మురళి, ఏఎన్ఎంలు సరస్వతి, ఇంద్రాణి, అంగన్వాడీ కార్యకర్తలు మంజుల, సులోచన, పలువురు ఎంఎల్ హెచ్పీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

లఘు చిత్ర పోటీలు

యువతకు సువర్ణ అవకాశం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: వికసిత్ భారత్ లక్ష్యాలను యువతలో విస్తరించేందుకు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో సెట్విన్ తిరుపతి ఆంధ్ర యువ సంకల్ప్ 2కె 25 అంబాసిడర్ డిజిటల్ మారథాన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యువత 2 నిమిషాల నిడివిగల లఘు చిత్రాలను రూపొందించి, ఈ నెల 30 లోపు సమర్పించవలసి ఉంటుంది. కుటుంబ భాంధవ్యాలు, సామాజిక బాధ్యత, ఆరోగ్యకరమైన జీవనం, బాధ్యతాయుత డిజిటల్ ఆవిష్కరణలు వంటి అంశాలను ప్రతిబింబించేలా చిత్రాలు ఉండాలని నిర్వాహకులు తెలిపారు. ఉత్తమ లఘు చిత్రాలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు ప్రకటించారు. మొదటి బహుమతి రూ.1,00,000, రెండవ బహుమతి రూ.75,000, మూడవ బహుమతి రూ.50,000గా నిర్ణయించారు. అదనంగా, ఎంపికైన తొలి తొమ్మిది మందికి ఆంధ్ర యువ సంకల్ప్ 2కె25 అంబాసిడర్ గుర్తింపు ధ్రువపత్రం అంద జేయబడుతుంది. మరిన్ని వివరాలకు, లఘు చిత్రాల సమర్పణ కోసం www.andhrayuvasankalp.com వెబ్ సైట్‌లో సమాచారం పొందుపరచబడిందని ముఖ్య కార్యనిర్వాహణ అధికారి, సెట్విన్ తిరుపతి వారు ప్రకటనలో తెలియజేశారు.

పౌష్టికాహార మహోత్సవాలు

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణ వనం పిచ్చాటూర్ ప్రాజెక్ట్ నారాయణవనం మండలంలో ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు జరుగుతాయి అందులో భాగంగా గురువారం కొండల చెరువు నందు జరపడం జరిగినది. ఇందులో ఐసిడిఎస్ సూపర్వైజర్ బేబీ తల్లులతో మాట్లాడుతూ పౌష్టిక ఆహారం యొక్క ఆవశ్యకత గురించి చిన్నపిల్లల్లో పౌష్టికాహారంతోనే పిల్లల ఆరోగ్యం మెదడు పెరుగుదల ఆధారపడి ఉంటుంది. పిల్లలకి ఇంట్లో వండిన ఆహారమే పెట్టాలని బయట కురుకురేలు లేసులు లాంటివి పిల్లలకి ఇవ్వకూడదని తెలియజేశారు. గర్భిణీ స్త్రీల బాధ్యత పిల్లల పెంపకం మహిళలదే కాదు పురుషులు కూడా భాగస్వామ్యం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు పాటల పోటీలు

విశాలాంధ్ర-తడ: జన విజ్ఞాన వేదిక సూళ్లూరుపేట వారిచే తడ కండ్రిగ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా తడ మండల స్థాయి పాఠశాల విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించారు. ఈనెల 20వ తేదీన తడ ఉన్నత పాఠశాల ఆవరణంలో గురజాడ అప్పారావు జయంతి ఘనంగా నిర్వహించేందుకు మండల స్థాయిలో గల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించి గెలుపొందే పాఠశాల విద్యార్థులకు బహుమతి ప్రధానం జరగనున్నట్లు జన విజ్ఞాన వేదిక కార్యనిర్వాహకులు చెంగయ్య పేర్కొన్నారు. ఉన్నత పాఠశాల స్థాయిలో మండల స్థాయిలో తడ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మొదటి బహుమతి అందుకో నుండగా రెండవ బహుమతిని తడ ఉన్నత బాలుర పాఠశాల ఎంపిక కాగా మూడవ బహుమతిగా కాశీంగాడు కుప్పం ఉన్నత పాఠశాల ఎంపిక అయ్యిందని, ప్రాథమిక స్థాయి పాఠశాలలలో తడ కండ్రిగ ప్రాథమిక ఉన్నత పాఠశాల మొదటి బహుమతి అందుకోనుండగా, రెండవ బహుమతిని పల్లిపాలెం ప్రైమరీ పాఠశాల ఎంపిక కాక మూడో బహుమతిగా అండగుండాల ప్రైమరీ పాఠశాల ఎంపికయింది. ఈ పాటల పోటీలకు న్యాయ నిర్ణయతగా మ్యూజిక్ ఉపాధ్యాయులు సుబ్బారావు వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో జన విజ్ఞాన వేదిక నాయకులు రాజేష్ బాబు రామ్మూర్తి సురేంద్రబాబు సుధాకర్ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా సాయి ప్రసాద్

- రంగినేని చెంచయ్యనాయుడుకు మొండి చేయి
- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఎదురు దెబ్బ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయిప్రసాద్ కు అవకాశం దక్కింది. దీంతో ఇంతకాలం ఆశలు పెట్టుకున్న టీడీపీ సీనియరు నేత రంగినేని చెంచయ్యానాయుడుకు మొండి చేయి మిగిలింది. ఇలా జరగడం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి మంచి ఎదురుదెబ్బ అని చెప్పాలి. రంగినేని చెంచయ్యానాయుడుకే ధర్మకర్తల మండలి అధ్యక్ష పదవి అని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి అనేక పర్యాయాలు స్వయంగా చెప్పారు. చెంచయ్య పేరు మాత్రమే ఈయన సిఫారసు చేశారు. అయితే అధిష్టాన నిర్ణయంతో సుధీర్ రెడ్డికి గొంతు లో వెలక్కాయ పడ్డట్టు అయింది. ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా రంగినేని చెంచయ్యనాయుడును నియమిస్తారని మొదటి నుంచి ప్రచారం ఉంది. అందులో భాగంగానే కూటమి ప్రభుత్వం ఏర్పడి నప్పటి నుంచి ఆలయ వ్యవహారాలు అన్నీ చెంచయ్య నాయుడు చూసుకుంటున్నారు. ఆలయ అధికారులు సైతం ఈయనకు ప్రోటోకాల్ వ్యవహారాలు అప్పగించారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా చెంచయ్యానాయుడు అన్నీ తానై వ్యవహరించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆలయ బాధ్యతలన్నీ అధికా రులు చెంచయ్యకు అప్పగించారు. అయితే ప్రస్తుతం దామిట్ కథ అడ్డం తిరిగింది.

కొట్టే సాయికి అదృష్టం తలుపు తట్టిన వేళ...

జనసేన జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్ కు అదృష్టం తలుపు తట్టిందని చెప్పవచ్చు. శ్రీకాళహస్తిలో జనసేన కీలక నేత వినుత కోటా. అయితే ఈమె తన డ్రైవరు హత్య కేసులో ఇరుక్కుని జైలుకు వెళ్లింది. దీంతో జనసేన నుంచి కొట్టే సాయికి మార్గం సుగమమైంది. వాస్తవానికి కొట్టే సాయి సాధారణ వ్యక్తి. జనసేన ఆధ్వర్యంలో ధర్నా చేస్తుంటే... శ్రీకాళహస్తి 1వ పట్టణ సీఐగా పని చేసిన అంజూయాదవ్ ఈయనపై చేయి చేసుకుంది. ఇది సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో పవన్ కల్యాణ్ దృష్టికి వెళ్లింది. దీంతో ఆయన నేరుగా తిరుపతికి వచ్చి ధర్నా చేశారు. అయినా అంజూయాదవ్ పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కాకపోతే ఈయన పవన్ కల్యాణ్ దృష్టిలో పడ్డారు. ఈ ఘటన కొట్టే సాయికి కలిసి వచ్చింది. ఈయన వినుతకు పూర్తి వ్యతిరేకి. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పినట్లు చేస్తూ వచ్చారు. ఇలా ఎదిగిన కొట్టే సాయికి ధర్మకర్తల మండలి అధ్యక్ష పదవి వరించింది. అయితే ఈ విషయం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నట్లు సమాచారం.

భాగవతం పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-కార్వేటినగరం: పాలసముద్రం మండలం బలిజ కండిగలోగల ఎస్ఆర్ కండిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థు లకు పురాణ ఇతిహాసాలపై డాక్టర్ మేడసాని మోహన్ చే అవగాహన, అవధాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమమునకు తెలుగుపై మక్కువ కలిగి ఉన్న వివిధ భాష ప్రావీణ్యులు విశ్రాంతి ఉపాధ్యాయులు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులకు అవధాన కార్యక్రమం పై మక్కువ పెరగడమే కాకుండా జ్ఞాపక శక్తి, ధారణ పద్ధతులు మెరుగై విద్యార్థులు చురుకుగా తయారవుతారు. అంతేకాకుండా పురాణ ఇతిహాసాలపై ఆసక్తిని పెంచే విధంగా ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడం విశేషం. భారతదేశ సంస్కృతి సాంప్రదాయాల విషయాలలో జ్ఞానాన్ని సంపాదించి భావితరాలకు బాసటగా విద్యార్థులు తయారు కావడంలో ఇదొక ప్రక్రియ అని, నైతిక విలువలతో కూడిన విద్య అందించడం ఎంతో అవసరమని పలువురు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం హరిత అధ్యక్షత వహించారు. హెచ్ఎం మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ ప్రావీణ్యం గల విద్యార్థులుగా తీర్చిదిద్దడమే తమ ఉద్దేశం అని అందులో భాగంగా ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు నిరంతరం చేపట్టడం జరుగుతుందన్నారు. కార్వేటినగరం నుండి శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ రామిశెట్టి రాజశేఖర్, శ్రీ బంగారం మా దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పటి ప్రసాదులను కార్యక్రమ నిర్వాహకులు శాలువులతో సన్మానించడం జరిగింది.

డిగ్రీ కళాశాలలో అంతరిక్ష విప్లవ దినోత్సవం

విశాలాంధ్ర-పుత్తూరు: భారత ప్రధాని నరేంద్ర మోడీ భారత అంతరిక్ష విప్లవానికి తండ్రి లాంటివాడు అని, అతని జన్మదినమైన సెప్టెంబర్ 17వ తేదీని భారత అంతరిక్ష విప్లవ దినోత్సవంగా జరుపుతారని డాక్టర్ బి.చంద్రమౌళి అన్నారు. భారత అంతరిక్ష విజ్ఞానం గత దశాబ్ద కాలంలో వేగవంతమైన సందర్భంగా మన ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని అంతరిక్ష విప్లవ దినోత్సవం గాను... వారం రోజులపాటు భారత అంతరిక్ష వారోత్సవాలుగా జరుపుకోవడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరులో ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో అంతరిక్ష విప్లవ దినోత్సవ సభ జరిగింది. ఈ సభలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిశోధన మరియు వికాసం విజ్ఞాన శాస్త్రవేత్తల కృషికి నివాళి అన్నారు. గత దశాబ్ద కాలంలో భారతదేశం చంద్రయాన్, ఆదిత్య 1, మంగళయాన్ మొదలైన ప్రయోగాలతో పాటు 400 విదేశీ ఉపగ్రహాలను సైతం అంతరిక్షంలోకి పంపి విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించిందని గుర్తు చేశారు. భారతదేశం సాధించినటువంటి అంతరిక్ష పరిశోధనలు మరియు విజయాలు యువతకు శాస్త్రవేత్తలకు, విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ విభాగ అధ్యక్షులు డాక్టర్ జి.సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మన్యం నరసింహులు, డాక్టర్ ఏ.సుజల స్వప్న స్మిత డాక్టర్ రాజశేఖర్ తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయటం సమాజం కాదు

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని రాష్ట్ర విద్యార్థి విభాగ కార్యదర్శి కళ్యాణ్ భరత్ సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మొత్తం 17 మెడికల్ కాలేజీ లను గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ప్రస్తుత ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కృషి తో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారు. వీటితో పాటు ఇప్పటికే ప్రారంభమైన కళాశాలలో 750 మంది విద్యార్థులు అడ్మిషన్ లో ఉన్నారు. అంతేకాకుండా 2024 ఎన్నికల ముందు విజయనగరం, పులివెందులలో మెడికల్ కళాశాలలు ప్రారంభం అయ్యాయి. మరి ఈరోజు నేటి కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయటం ఎంతవరకు సమంజసం అని రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ అన్నారు. రాష్ట్ర విద్యార్థి విభాగం తరపున ప్రైవేటీకరణ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. పేద విద్యార్థులు జీవితాల్లో వెలుగు నింపాలని అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సంకల్పాన్ని నెరవేర్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దే అన్నారు. అదేవిధంగా పుంగనూరు శాసనసభ్యులు, మాజీ మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కృషితో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో భాగం అయినటువంటి మదనపల్లిలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశారని కొనియాడారు. దాని నిర్మాణ పనులను నిలుపుదల చేసినన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర, మల్లికార్జున, షేర్ ఖాన్, చాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా వెంకటరమణ

విశాలాంధ్ర-రామకుప్పం: తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షునిగా మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ని కెంపసముద్రం గ్రామానికి చెందిన ఎన్ వెంకటరమణను ఆ పార్టీ అధిష్ఠానం ఏకగ్రీవంగా నియమించినట్లు పార్టీ సీనియర్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారుగా 15 రోజుల నుండి మండల పరిధిలోని ఆనిగానూరు గ్రామానికి చెందిన రామ్మూర్తి, మరియు వెంకటరమణ ల పేర్లు ఐవీఎస్ ద్వారా అభిప్రాయ సేకరణ జరపడం జరిగిందని నాయకులు కార్యకర్తల అభిప్రాయం మేరకు అధిష్ఠానం వెంకటరమణ పేరును ఎక్కువ శాతం ఎన్నుకోవడంతో అతనిని మండల అధ్యక్ష పదవి వరించిందని తెలిపారు. అదేవిధంగా పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి పార్టీ అధిష్ఠానం గుర్తించి పదవులతో అలంకరిస్తుందని వారు తెలిపారు. గురువారం పార్టీ అధికారకంగా ఎన్ వెంకటరమణ పేరును ఖరారు చేయడంతో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు దుశ్శాలువల తో పూలమాలలు వేసి భారీ కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నూతనంగా మండల అధ్యక్షులు గా ఎన్నికైన వెంకట రమణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంత పెద్ద పదవి కట్ట బెట్టడంతో వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరి సహకారంతో పార్టీ ప్రతిష్టతకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు అనంతరం తనకు ఇంతటి పదవికి ఎన్నుకోవడానికి కృషి చేసిన ఎంఎల్సీ, ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, మరియు ఏ పీ ఎస్ ఆర్ టీ సీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, క చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, మరియు మండల పరిధిలోని నాయకులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

గుడిమల్లం ఆలయ అభివృద్ధికి మంత్రి హామీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: గుడిమల్లం ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. గురువారం అసెంబ్లీ విరామ సమయంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మంత్రి నారా లోకేషన్ను కలిసి భారతదే శంలోనే తొలి శివాలయం అయిన ఏర్పేడు మండలంలో గల గుడిమల్లం పరశురామేశ్వరస్వామి ఆలయ చరిత్ర బుక్లెట్ను అందజేశారు. దానిని చూసిన మంత్రి అందుకు సానుకూలంగా రకూలంగా స్పందిస్తూ గుడిమల్లం పరశురామేశ్వరాలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

పరిశ్రమల పార్క్ కోసం స్థల పరిశీలన

విశాలాంధ్ర-ఎస్.ఆర్. పురం: మండలంలో పారిశ్రా మిక పార్క్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా జీడి నెల్లూరు నియోజవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీఐఐసీ ద్వారా స్థల పరిశీలనకు ఆదేశాలు జారీ చేసిందని వివరించారు. ఈ క్రమంలో పాతపాలెం, కన్నికాపురం, జీఎంఆర్‌పురం రెవెన్యూ గ్రామాల్లో సుమారు 1,000 ఎకరాల ప్రభుత్వ, డీకేటీ, ప్రైవేట్ భూములను పరిశీలించాం అని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రైతులతో చర్చలు జరిపినట్లు, భవిష్యత్తులో మరిన్ని దశల్లో పరిశీలనలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఏపీఐఐసీ జోన్ మేనేజర్ సుబ్బారావు, ఎస్.ఆర్.పురం తహసీల్దార్ లోకనాథ పిళ్ళై, ఇతర అధికారులు పాల్గొన్నారు.

డీఎఫ్ఓగా సుబ్బరాజు బాధ్యతలు

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా డిఎఫ్ఓగా సుబ్బరాజు గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో డిఎఫ్ లో ఉన్న భరణి బదిలీ కావడంతో ఆమె స్థానంలో సుబ్బరాజును ప్రభుత్వం నియమించింది. ఆయన గురువారం జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. తదుపరి మర్యాద˘పూర్వకంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను కలిశారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ మాట్లాడుతూ జిల్లాలో పంట పొలాలపై ఏనుగు దాడులు చేయడం ప్రధాన సమస్యగా ఉందని ఈ సమస్య పరిష్కారానికి సంబంధిం చిన శాఖల సమన్వయంతో పాటు ప్రభుత్వ సహకారంతో తన వంతు కృషి చేస్తానని చెప్పారు. అలాగే జిల్లాలో అటవీ భూముల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

విరిసిన హరివిల్లు

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల పరిధిలోని డిఎం పురం పంచాయితీ ఎస్ ఎన్ కండిగ లో గురువారం సాయంత్రం ఇంద్రధనస్సు ఏర్పడింది. గ్రామీణ ప్రాంతంలో ఇంద్రధనస్సు ఏర్పడడంపై గ్రామీణ ప్రజలు ఇంద్రధనస్సు ను ఆకట్టుకున్నారు. మరి విద్యార్థులు తల్లిదండ్రులకు ఇంద్రధనస్సు గురించి వివరించారు.

ఆర్ఎన్‌కేల ద్వారా యూరియా పంపిణీ : కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఆర్ ఎస్ కె ల ద్వారా యూరియా పంపిణీ చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో చిత్తూరు, పూతలపట్టు, జి డి నెల్లూరు, కుప్పం, పలమనేరు, పుంగనూరు , నగరి నియోజకవర పరిధిలోని 125 క్లస్టర్‌లలో 3293 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉందని తెలిపారు. ఆర్ ఎస్ కె లు,ప్రైవేట్ షాప్స్ సొసైటిలలో యూరియా పంపిణీని పకడ్బందీగా నిర్వహించా లని ఎలాంటి పొరబాట్లు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ప్రకటనలో తెలిపారురైతులకు ఆర్ ఎస్ కె ల ద్వారా యూరి యా పంపిణీ చేస్తున్నామని, ఈ నిల్వలు రైతుల అవసరాలకు సరిపోతాయన్నా రు. అవసరం అయితే ఇంకా యూరియా జిల్లాకు తెప్పించడం జరుగుతుంద న్నారు. గత సంవత్సరం 45 వేల హెక్టార్లలో పంటలు పండించగా 15 వేల మెట్రిక్ టన్నులు యూరియా పంపిణీ చేశామని, యూరియా పంపిణీ రైతులు పండిస్తున్న పంటను బట్టి ఇస్తున్నామని, అవసరమైన మేర మాత్రమే యూరియా వాడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

రిసెప్షన్ విభాగంపై..
అదనపు ఈవో సమీక్ష

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేది వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో రిసెప్షన్ విభాగంపై టీటీడీ అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరి గురువారం తిరుమలలోని అన్నమయ్య భవన్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతి గదుల కేటాయింపునకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు .బ్రహ్మోత్సవాలకు విచ్చేసే వీఐపీలకు వసతి సౌకర్యంలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా రిసెప్షన్, ప్రోటోకాల్ విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు.విశ్రాంతి గృహాలను పరిశీలించి ఏవైనా మరమ్మతులు ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. ఆలయంలో విధులు నిర్వహించే ఉద్యోగులు క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. అంతకు పూర్వం ఆయన అన్న ప్రసాద విభాగ బ్రహ్మోత్సవ ఏర్పాట్లను కూడా సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సమావేశంలో సీవీఎస్వో మురళీకృష్ణ, రిసెప్షన్ డిప్యూటీ ఈవో భాస్కర్, వీజీవో సురేంద్ర, ఓఎస్డీ సత్రా నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గ్లోబల్ ఇన్నోవేషన్ క్యాపిటల్‌గా ఆంధ్రప్రదేశ్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దే దిశగా రాష్ట్రం ముందడుగు వేస్తోందని డిఆర్డిఓ మాజీ చైర్మన్ డాక్టర్ జి.సతీష్ రెడ్డి అన్నారు. ఆవిష్కరణలు దేశ భవిష్యత్తును నిర్దేశిస్తా యని, ప్రపంచానికి అధిక నాణ్యత, తక్కువ ఖర్చుతో కూడిన ఉత్పత్తులను అందించ డంలో యువత ముందంజలో ఉండాలన్నారు. ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల శక్తితో సహజంగానే ఆవిష్కరణలకు హబ్‌గా ఎదగలని ఆయన శుక్రవారం వర్చువల్‌గా ప్రసంగించారు.సీఐఐ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో తిరుపతిలో జరిగిన రెండవ ఇన్నోవేషన్, ఆర్-డి కాన్క్లేవ్లో ఆంధ్రప్రదేశ్ మాజీ చైర్మన్, బెటర్ కాస్టింగ్స్ సీఈవో జెఎస్ఆర్కె ప్రసాద్ మాట్లాడుతూ.., ఏఐను పాలన, తెలివైన వ్యవసాయం, ప్రజారోగ్యం, పౌర సేవల్లో అనుసంధానించడంలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందన్నారు.రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ కార్యదర్శి భాస్కర్ కాటంనేని మాట్లాడుతూ.., 2024-2029 ఇన్నోవేషన్ స్టార్టప్ పాలసీ 4.0 ద్వారా ఒక లక్ష ఉద్యోగాలు, 20,000 స్టార్టప్‌లు సృష్టించడం లక్ష్యం. అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో పాటు ఐదు ప్రాంతీయ కేంద్రాలు రాష్ట్రంలో ఆవిష్కరణలకు బలాన్నిస్తాయన్నారు. కావిన్‌కేర్ సిఎండి సీకే రంగనాథన్ మాట్లాడు తూ.., ఇన్నోవేషన్ ఆర్అండ్డిలో పెట్టుబడులు అత్యవసరం. పేటెంట్ల నుండి ఉత్పత్తుల వరకు ఏఐ కీలక పాత్ర పోషిస్తోంది. చాట్ జిపిటివంటి సాధనాలు కొత్త ఆలోచనలకు వేదికగా మారాయని అభిప్రాయ పడ్డారు. స్కైరూట్ ఏరోస్పేస్ సహ వ్యవస్థాపకుడు నాగ భరత్ మాట్లాడుతూ.., ప్రభుత్వ సంస్కరణలు ప్రైవేట్ రంగానికి అంతరిక్ష అన్వేషణలో విస్తృత అవకాశాలు కల్పించాయని పేర్కొన్నారు.ఏఐ నిపుణుడు సునీల్ డేవిడ్ మాట్లాడుతూ, టెలికాం.., తయారీ రంగాల్లో ఏజెంట్టిక్ ఏఐ వినియోగం కస్టమర్ అనుభవం, ఉత్పత్తి ప్రణాళికలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోందని వివరించారు. ఈ సందర్భంగా

ఐఐటీ తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ సమావేశానికి సందర్భాన్ని నిర్దేశించారు. సమావేశంలో ఎక్ట్రానిక్స్ సిస్టమ్స్ ఎండి డి.రామకృష్ణ, పుష్పిత్ స్టీల్స్ ఎండి పుష్పిత్ గార్గ్, ఏఐ హ్యూమనైజ్ సీఈఓ జగదీష్ మిత్ర, విప్రో ఏఐ గ్లోబల్ డెలివరీ హెడ్ రఘువీరన్ సౌమ్యానారాయణన్, క్యాప్‌జెమిని సీనియర్ డైరెక్టర్ మురళీ చంద్రహాసన్, సదర్లాండ్ సీనియర్ డైరెక్టర్ మలార్ విలి, ఎఅండ్టి టెక్నాలజీ సర్వీసెస్ సీనియర్ డైరెక్టర్ శ్రీ విజయ్ కర్ణ, ఏడబ్ల్యూఎస్ ఇండియా ప్రతినిధి వికాస్ నరహరి, రావండ్స్ ప్లాస్టెక్ ఎల్ఎల్పి మాజీ ఛైర్మన్ డి.దామోదర్ నాయుడు, బిఈఎల్ ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్ జీఎంనందకుమార్‌టిడి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలనుపరిష్కరించాలి

- ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు పిలుపు

విశాలాంధ్ర - చిత్తూరు : చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ లోని పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ కమిటీ సమావేశం ఎస్ టి యు కార్యాలయంలో జయశంకర్ అధ్యక్షతన జరిగింది . ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడా నికి పారిశుద్ధ్యం కార్మికులు తమ వంతు చిత్తూరు నగరాన్ని ప్రజలు నిద్ర లేవక ముందే పరిశుభ్రం చేస్తు కార్మికులు తమ ఆరోగ్యాలను కూడ లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న పారిశుధ్యం కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కాలయాపన చేయడం తగదన్నారు, పారిశుద్ధ్య కార్మికులకు ఆనవాయితీగా ఇస్తున్న నూనె, సోపు, చెప్పులు, కుట్టుకూలీ మంజూరు చేయడంలో జాప్యం చేయడం శోచనీయమన్నారు ఇప్పటికైనా కమిషనర్ హెల్త్ ఆఫీసర్ లు జోక్యం చేసుకొని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో 25 వ తేదీ నుండి దశల వారీగా ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు గోపీనాథ్,మణి, రఘు తో పాటు చిత్తూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వాసు,వినాయక,సుగుణ,జయశంకర్, లోకనాథం, సుబ్రహ్మణ్యం,ఈశ్వర, రమణి,రంజిత్, ప్రవీణ్,రామనాథం, సామెల్,బుల్లెమ్మ, గోవిందస్వామి, సుకన్య, సాయి, సుభాషిని, కస్తూరి, భాగ్యలక్ష్మి,నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.